విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ధ్వజ స్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయు స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజ స్థంభ ప్రతిష్టా కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పొన్నగంటి వారి వివాహ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : పొన్నగంటి శ్రీనివాసరావు (లేట్), అమ్మణీ దంపతుల కుమార్తె పావని, నెల్లూరు జిల్లా, మూలాపేట, కోనేటి మిట్టకు చెందిన పమిడి శ్రీనివాసులు లీలావతి దంపతుల కుమారుడు వంశీకృష్ణల వివాహ వేడుకలు నెల్లూరు పట్టణంలోని హెచ్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వధూవరులను ఆశీర్వదించారు. పావులూరి వెంకటరత్నం తిరుమల దంపతులు, నూతంగి హరి దంపతులు, నూతంగి రామకృష్ణ దంపతులు, నూతంగి సప్తగిరి దంపతులు, ఆదినారాయణ తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ నందు రక్షాబంధన్ వేడుకలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ నందు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్‌లోని ప్రతి తరగతిలోని విద్యార్థులంతా రాఖీలు కట్టుకొని, పండుగ వాతావరణంలో రక్షాబంధన్ సెలబ్రేట్ చేసుకోవడం జరిగింది. విద్యార్థినిలు ప్రేమ పూర్వకంగా మిత్రునికి రాఖీ కట్టడం, అలానే సోదరికి అన్నదమ్ములు రక్షణగా ఉండే విదంగా వాతావరణం ఉట్టిపడింది. రక్షాబంధన్ సెలబ్రేషన్స్‌కు అవసరమైన స్వీట్స్, రాఖీలను స్కూలు యాజమాన్యం సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డా"గీతారాణి, చైర్మన్ పి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎంఎస్ఎన్ శాస్త్రి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో జి -20 మాదిరి సదస్సు

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపీ ఎస్సీసీ వారి ఆధ్వర్యంలో గురువారం యువమంతన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9,10 తరగతులు చదువుతున్న 20 మంది విద్యార్థులు జి-20 సదస్సులోని 20 దేశాల అధ్యక్షులుగా వ్యవహరిస్తూ ఆయా దేశాలలోని భౌగోళిక స్వరూపాలను, ఆర్థిక స్థితిగతులను ఆవిష్కరించి, వాతావరణ మార్పులు, వాటివలన కలిగే ప్రమాదాలు, నివారణోపాయాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గని. వెంకటేశ్వర్లు, ఎన్ జిసి. క్లస్టర్, కోఆర్డినేటర్ బి. పిచ్చిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు జి. కాంతారావు నాయక్, ఎం.శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిముఖ్యమైన ఆన్లైన్ కార్యక్రమాన్ని కుమారి. ఎ.లలిత, టి.శివ నిర్వహించారు.

బేస్తవారిపేట ఎంఈఓ -1గా కాశయ్య

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట మండల విద్యాశాఖాధికారి -1గా కె. కాశయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతిపై బేస్తవారిపేటకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ -2 సీవీ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారుల ఆదరాభిమానాలు పొందాలి

వైవి సాయికిరణ్

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని ఇరువురు రోడ్డులో నూతనముగా ఏర్పాటుచేసిన అర్‌వి ఎంటర్‌ప్రైజెస్ ఫర్నిచర్ షాప్‌ను వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్ గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపులో నాణ్యమైన వస్తువులు సరళమైన ధరలతో వినియోగదారుల ఆదరాభిమానాలు పొంది వ్యాపార అభివృద్ధి చెందాలని నిర్వాహ కులకు సూచించారు. కార్యక్రమంలో అతిరథ రెస్టారెంట్ యజమాని కిరణ్‌లు పాల్గొన్నారు.

తిమ్మాపురం గ్రామంలో చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టను గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రాలు మధ్య ముందుగా గణపతి పూజ కలిశా పూజ హోమాలు, నిర్వహించారు. అనంతరం పండుగగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు అమ్మవారికి భక్తి శ్రద్ధతో పూజ నిర్వహించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.

భవిష్యత్ గ్యారంటీ బాబు ష్యూరిటీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : భవిష్యత్తుకు గ్యారంటీ బాబు ష్యూరిటీ అని వెలిగండ్ల టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురు వారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ బాబు ష్యూరిటీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ నాయకులు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేవలం ఇంద్రభూపాల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, యద్దనపూడి సలోమన్ రాజ్, బోబ్బ తిరుపతి రెడ్డి,గొరిగే సుబ్రమణ్యం, రామచంద్రయ్య, కీసర రమణారెడ్డి, బండి శ్రీను, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రకు రాఖీ కట్టిన తెలుగు మహిళలు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి గురువారం తెలుగుదేశం పార్టీ మహిళలు రాఖీ పండుగ సందర్భంగా అమరావతి గ్రౌండ్లో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ రెడ్డి రాఖీ కట్టిన అక్క చెల్లెమ్మలకు ఆశీర్వదించారు. తెలుగు మహిళల దీవెనలను ఉగ్ర నరసింహారెడ్డి తీసుకున్నారు.

తిరుపతిలో బహిరంగ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సీపీఐ ప్రచార జాత బస్సుయాత్ర కార్యక్రమం సెప్టెంబర్ 8న తిరుపతిలో ముగియనున్న సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకొని, ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదిత ఎత్తులో, నీటి నిల్వతో నిర్మించి, ముందుగా నిర్వాసితులకు పరిహారం చెల్లించి పనులు ప్రారంభించాలన్నారు. సవరించిన అంచనాల ప్రకారం కేంద్రం నిధులు సమకూర్చాలన్నారు. అమరావతినే రాజధానిగా ఉంచి, రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. ఏపీకి ప్రత్యేక తరగతి హోదా ఇచ్చి, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు ఇతర జాతీయస్థాయి విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. యువజన విద్యార్థుల ఉపాధి కల్పన కొరకు నూతన పరిశ్రమల ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాల న్నారు. రోజుకు రెండు వందల పని దినాలు కల్పించి, రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పర్ భద్ర నిర్మాణాన్ని ఆపి, రాయలసీమ జిల్లాలను కాపాడి, రాయలసీమ, ఉత్తరాంధ్రలలో నిర్మాణంలో ఉన్న, పెండింగ్లో ఉన్న అన్ని రకాల ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, ఏఐటీ యూసీ నాయకులు ఆవుల యోగయ్య, వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంటకు రాఖీ కట్టిన మేయర్

ఎంపీ మాగుంటకు రాఖీ కదుతున్న నగర మేయర్ గంగాడ సుజాత

విశాలాంధ్ర-ఒంగోలు : రాఖీ పండుగను పురస్కరించుకుని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డికి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీకి చెందిన మహిళలు పాల్గొన్నారు.

పీసీపల్లికి 121 వైఎస్సార్ నూతన పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసీపల్లి మండలానికి ఆగస్టు 2023 నెలకు సంబంధించి 121 వైఎస్సార్ నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు. మంజూరైన వైయస్సార్ నూతన పెన్షన్లు సచివాలయాల వారీగా చిన్నవరమడుగు 05, చింతగుంపల్లి 01, గుదేవారిపాలెం 07, గుంటుపల్లి 28, లక్ష్మక్కపల్లి 07, ముద్దపాడు 06, మురుగమ్మి 17, నేరేడుపల్లి 15, పెద అలవలపాడు 06, పెదచెర్లోపల్లి 09, పెదఇర్లపాడు 10, తలకొండపాడు 06, వెంగలాయపల్లి 04 సచివాలయాలకు మొత్తం 121 నూతన పెన్షన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో తెలియజేశారు.

అవకతవకల్లో వాటలెంత

గ్రామస్థాయి నాయకుల ప్రోద్బలంతో అవినీతిపర్వం
అధికారి ఎవరు వచ్చినా వారికి వాటా అందాల్సిందే
ఓ ప్రజా ప్రతినిధికి నెలవారి మామూలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని మేజర్ పంచాయతీ ఉప్పుగుండూరు గ్రామంలో అవినీతి పర్వం కొనసాగుతూనే ఉంది. స్థానిక నేతలే ఈ అవినీతిని పెంచి పోషిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. తాజాగా గత రెండేళ్ల కాలంలో అవినీతి చోటుచేసుకుందని ఆరోపణలు గుప్పుమన్నాయి. దీనిపై డి ఎల్ పి ఓ విచారిస్తున్నారు. ఆ నివేదిక ఆధారంగా అక్రమాల అసలు గుట్టు బయట పడనుంది. మండలంలోని మేజర్ పంచాయతీ అయినా ఉప్పుగుండూరులో ఆరేళ్ల క్రితం ఒక పర్యాయం నీటి కుళాయిల కనెక్షన్లు వ్యవహారంలో అవినీతి జరిగింది. దీనిపై ఉన్నతాధికారులు విచారించారు. అవినీతిని నిర్ధారించినప్పటికీ చర్యలు లేకుండానే మమ అనిపించారు. అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఇదే పంచాయతీలో అనుమతి లేకుండా రేకుల షెడ్ల నిర్మాణం, నకిలీ బిల్లులతో పన్నుల వసువులు చేయడం. పన్నులను ట్రెజరీకి జమ చేయకపోవడం వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయి. దీనిపై అప్పటి ఈ ఓ ఆర్ డి సుబ్బారావు ఉన్నత అధికారులకు స్పష్టమైన నివేదిక ఇచ్చారు. అప్పట్లో సెక్రటరీ శరత్ బాబు, జూనియర్ అసిస్టెంట్ చైతన్యలను బాధ్యులను చేసి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత వీరి వద్ద నుంచి నగదు రికవరీ చేపిస్తానని అధికారులు హామీ ఇచ్చారు. అయితే రికవరీ అంశం బయటికి రాలేదు. దీనికి ప్రధాన కారణం అప్పటి అవినీతిలో అధికారులతో పాటు అధికార పార్టీ నాయకులు భాగస్వామ్యం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలకు బలం చేకూరుతూ రికవరీ వ్యవహారం మరుగున పడింది. తాజాగా మరోసారి ఇదే పంచాయతీ పై అవినీతి ఆరోపణలు గుప్పుమన్నాయి. గతంలో ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా పనిచేసిన శ్రీరామమూర్తి పై సాక్షాత్తు ఆ గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శ్రీరామ్ మూర్తి కి ఇన్చార్జ్ బాధ్యతలు ముగిసి మరో సెక్రెటరీ బాధ్యతలు తీసుకున్న రెండు నెలలు లోపే ఈ ఆరోపణలు బయటకు రావడం గమనార్హం. ప్రస్తుతం ఎంత మేరకు అవినీతి జరిగింది అనేది అధికారులు వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ అవినీతిలో ఓ ప్రజా ప్రతినిధికి అధికార పార్టీ నేతలకు కూడా వాటాలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. నెలవారి మామూలు అందుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి అని సమచారం. వారి మధ్య స్వయోద్య కుదరకపోవడంతోనే ఈ ఆరోపణలు బయటకు వచ్చినట్లు తెలిసింది. ఇక ఉన్నత స్థాయి అధికారులకు సైతం ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు పర్యటనలకు, ఉప్పుగుండూరు మేజర్ పంచాయతీనే కల్పతరువు గా మారింది. దీంతోనే ఈ వైపు ఉన్నత అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించాలని విమర్శలు ఉన్నాయి. అయితే రికార్డుల పరంగా పెద్దగా అవినీతి కనిపించలేదనీ సమాచారం. శ్రీరామ్ మూర్తి ఇన్చార్జి కార్యదర్శిగా ఉన్న సమయంలో వేతనాలు ఇవ్వడంలో జాప్యం లేకపోవడం. పంచాయతీ నిర్వహణలో లోటుపాట్లు కనిపించక పోవడంతో ఈ వైపు ఎవరు దృష్టి సారించలేదు. ఈ క్రమంలోనే సర్పంచ్ ఫిర్యాదుతో ఆరోపణలు బయటకు వచ్చాయి కాగా డిఎల్పిఓ నివేదిక ఆధారంగా పూర్తి వాస్తవాలు వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయి .ఇదిలా ఉంటే పంచా యతీలు నిధులు దుర్వినియోగంపై డిఎల్‌పిఓ విచారణ సాగిస్తున్న విషయం తెలిసిందే అలాంటి పరిస్థితి లో సహకరించాల్సిన పంచాయతీ సెక్రెటరీ సెలవులపై వెళ్ళటం అనేక అనుమానాలకు దారితీస్తుంది.

డిజిటల్ చెల్లింపులు అమల్లోకి వచ్చినా :-

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలలో అవినీతిని తగ్గించి పారదర్శకంగా పన్నులు చెల్లించే విధానాన్ని అమల్లోకి తేవడంకోసం డిజిటల్ చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టింది. తద్వారా పంచాయతీ నుంచి డిమాండ్ నోటీసు అందుకున్న ప్రజలు నేరుగా వారి చెల్లింపులను క్యూఆర్ కోడ్ ద్వారా పంచాయతీ ట్రెజరీకి జమ చేయవచ్చు. మేజర్ పంచాయతీ, ఆదర్శ పంచాయతీ అయిన ఉప్పుగుండూరులో ఈ విధానం అందుబాటులో లేదు. డిజిటల్ చెల్లింపులు ద్వారా పన్ను వసూలలో అవినీతి తగ్గే అవకాశం ఉంది. అయినప్పటికీ ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించలేదు. ఇప్పటికే అమ్మనబ్రోలు, కనపర్తి, తదితర మేజర్ పంచాయతీలు సైతం అవినీతి చోటు చేసుకుంది. ఇప్పటికైనా అధికారులు పన్ను చెల్లింపులలో పారదర్శకతకోసం డిజిటల్ పేమెంట్‌ల విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది.

ఇక రిజిస్ట్రేషన్లు సులభతరమే

ఆధార్ లింక్‌తో తప్పుడు రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట
పారదర్శకంగా తక్కువ సమయంలోనే ప్రక్రియ పూర్తి
అంతా ఆన్‌లైన్‌ల్లోనే దాక్యుమెంట్ల ప్రక్రియ

కనిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజల ఆస్తులకు సంబంధించిన యాజమాన్య హక్కు పత్రాలైన డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని పూర్తిగా ప్రభుత్వం ఆన్‌లైన్ విధానంలో తీసుకుని వచ్చింది. దీంతో ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు వేగంగా నాణ్యంగా సురక్షితంగా పూర్తి చేయటానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తుంది. రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అంటే ఆన్‌లైన్‌ల్లోనే ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో రిజిస్ట్రేషన్ శాఖ కార్డు 1.0 (సిఎఆర్‌డి కంప్యూటర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ వర్షన్) 1999లో పూర్వకందించారు. అయితే పెరిగిన ప్రజా అవసరాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ సేవలను వేగంగా నాణ్యంగా సురక్షితంగా అందువటానికి ప్రభుత్వం సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి కార్డు 2.0 వర్షన్ రూపొందించి అమల్లోకి తీసుకుని వస్తున్నారు.

యజమానులకు ఉపయోగాలు :-

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్డు 2.0 వర్షన్‌తో యజమానులకు పారదర్శకంగా సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. పాత ప్రక్రియలో రిజిస్ట్రేషన్ కోసం యజమానులు మధ్యవర్తులపై ఆధారపడేవాళ్లు ప్రస్తుతం ఆ విధానానికి స్వస్తి పలికి మధ్య వర్తులు లేకుండానే రిజిస్ట్రేషన్ యజమానులే చేసుకునే అవకాశం ఉంది. దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రిజిస్టర్ కార్యాలయం వద్ద ఎక్కువ సేపు వేసి ఉండాల్సిన పరిస్థితి ఉండదు. రిజిస్ట్రేషన్ కోసం యజమానులు దస్తావేజులను వారే నమోదు చేసుకోవచ్చు. దస్తావేజులు తప్పులు లేకుండా చూసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ కోసం యజమానులు కుదిరే టైం స్లాట్ బుక్ చేసుకుని కేవలం 20 నిమిషాల్లోనే సాఫీగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రే షన్ తర్వాత 20 నిమిషాల్లోనే దస్తా వేజులు కూడా ప్రభుత్వం జారీ చేస్తుంది. ఆధార్ లింక్ చేయటం వల్ల తప్పుడు వ్యక్తుల రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రమాదం లేకుండా ఉంటుంది. ప్రభుత్వం సెప్టెంబర్ నుంచి అమలు చేస్తున్న కార్డు 2.0 కొత్త విధానంలో వ్యవసాయ భూమికి సంబంధించిన విక్రయ రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా తాసిల్దార్ కార్యాలయాన్ని ముటేషన్ కోసం సంప్రదించాల్సిన అవసరం ఉండదు. పూర్తయిన వెంటనే ఆటోమేటిక్ కొటేషన్ జరిగేలా సమంత చేసుకొని ఈ విధానాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం అవగాహన పరుస్తుంది.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వెలిగండ్ల : బొప్ప రాజ పిచ్చమ్మ మృతి చెందడంతో మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలను ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అందజేశారు. గురు వారం మండలంలోని కెపి అగ్రహారం గ్రామంలో పిచ్చమ్మ మృతి చెందడంతో ఆమె భర్తకు మట్టి ఖర్చుల నిమిత్తం 10,000 వైయస్సార్ బీమా అందజేశారు మిగిలిన 90000 రూపాయలను వారి అకౌంట్‌కి అందజేయడం జరుగుతుందని తెలిపారు. నగదు అందజేసిన వారిలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, బాలకృష్ణ నాగేందర్ రెడ్డి శివ తదితరుల పాల్గొన్నారు.

డాక్యుమెంటరీ రైటర్‌లు పెన్ డౌన్

విశాలాంధ్ర-దర్శి : డ్యాక్ మెంటరీ రైటర్‌ల పెన్ డౌన్‌తో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వెల వెల పోయింది. డ్యాక్ మెంట్ రైటర్‌లు బుధ, గురు వారంలలో పెన్ డౌన్ విధించారు. ఆస్తులు దస్త వెజ్‌ల రిజిస్ట్రేషన్‌లను సెప్టెంబర్ 1నుండి ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ జరిగే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రావటంతో దానిని నిరసిస్తూ పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు.

కారు ఢీ కొట్టి వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కారు ఢీ కొట్టి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని మరిపాలెం నర్సరీ సమీపంలో మార్కాపురం ఒంగోలు ఎన్ హెచ్ ఐ రహదారిపై గురు వారం చోటుచేసుకుంది. ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపిన వివరాల మేరకు రేగుమానుపల్లి గ్రామానికి చెందిన తుమ్మేటి చెన్నయ్య 45 మర్రిపాలెం పొలంలో ఉన్న తన తండ్రి ముసలయ్యకు క్యారేజ్ తీసుకొని కాలినడకన రోడ్డు దాటుతుండగా మార్కాపురం వైపు నుంచి ఒంగోలు వెళున్న కారు వేగంతో వచ్చి చెన్నయ్యను కొట్టింది. దీంతో చెన్నయ్య అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై బ్రహ్మనాయుడు సంఘ టన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంకర లారి బోల్తా ఇరువురికితీవ్ర గాయాలు

విశాలాంధ్ర-తర్లుపాడు : కంకర లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడి ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని తాడివారిపల్లి ఘాట్ రోడ్డుపై గురువారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం నుండి కంకర లోడుతో లారీవయా తాడివారిపల్లి ఘాట్ రోడ్డు మీదుగా బేస్తవారిపేట కు వెళున్న క్రమంలో లారీ అదుపుతప్పి బోల్తా కొట్టడం జరిగింది. దీంతో లారీ డ్రైవర్‌కు, క్లీనర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో వెంటనేఅక్కడి ప్రజలు క్షతగాత్రులను అంబులెన్స్‌లో పొదిలి ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తర్లుపాడు మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. కేసు పై దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉందన్నారు.

విజయసాయిరెడ్డి తో పాకల 'పంచాయతీ'

ఓటమిపై వన్‌టూవన్ రివ్యూ
తప్పు చేశామని ఒప్పుకున్న డాక్టర్లు
కలిసి పనిచేయకపోతే చర్యలు తీసుకోకతప్పదు
ఆగ్రహం వ్యక్తం చేసిన విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర-శింగరాయకొండ : వైసిపిలో పాకల పంచాయతీ ఓటమి రావణకాష్టంలా రగులుతూనే ఉంది. రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి వద్ద జరిగిన పంచాయతీలో తాము తప్పు చేశామని ఇరువురు డాక్టర్లు అంగీకరించడం విశేషం. పాకలలో పోటీ చేసిన వైసిపి అభ్యర్థి ప్రసన్న పూసగుచ్చినట్లు జరిగిన విషయమంతా చెప్పడంతో నాయకుల గొంతులో రాయిపడ్డట్లయింది. తనపై మహీధర్‌రెడ్డి దాడి చేయడంతో గ్రామంలోని తన అభిమానులు ఓటు వేయడానికి ఇష్టపడలేదని డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి చెప్పగా, తనను ప్రచారానికి పిలవలేదని మాదాసి వెంకయ్య చెప్పడంతో మండిపడ్డ విజయసాయిరెడ్డి ఇష్టమైతే పార్టీలో ఉండాలి కానీ, ఇలా వెన్నుపోటు పొడవటం సరైనది కాదని, పార్టీ ఇచ్చే పదవులు అనుభవిస్తూ ఎన్నికలొచ్చిన సమయంలో తమను ఎవరో పిలవాలని కుంటిసాకులు చెప్పడం విచిత్రంగా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. టిక్కెట్ ఖరారు చేసే విషయం జగన్ చూసుకుంటారని, ఆయన ఏనిర్ణయం తీసుకున్నా ప్రతి ఒక్కరూ తలవంచి పనిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులు జంకెవెంకటరెడ్డి కూడా పాల్గొన్న ఈసమావేశంలో జరిగిన వ్యవహారాలన్నీ జగన్ దృష్టికి తీసుకెళతానని విజయసాయిరెడ్డి సమావేశంలో పాల్గొన్న నాయకులకు సూచించారు. కొండెపి నియోజకవర్గంలో ఇటీవల ఓడిపోయిన పాకల పంచాయతీ రివ్యూ విజయసాయిరెడ్డి వద్ద కొండెపి నియోజకవర్గ నేతలతో జరిగింది. ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, వైద్యులు అశోక్‌కుమార్‌రెడ్డి, మాదాసి వెంకయ్యతో పాటు మండలంలోని పలువురు నేతలతో పాటు పోటీచేసిన ప్రసన్న కూడా పాల్గొన్నారు. ఓటమికి కారణాలపై అభ్యర్థి ప్రసన్నను విజయసాయిరెడ్డి నిలదీశారు. దీనితో పూసగుచ్చినట్లు వివరంగా చెప్పుకొచ్చారు. తన గుర్తును వదిలేసి ప్రత్యర్థి గుర్తును ఈఇరువురు నాయకులు ప్రచారం చేశారు. తెదేపా అభ్యర్థికి ఓట్లు వేయడానికి డబ్బులు పంచేలా చూశారని ప్రసన్న చెప్పుకొచ్చాడు. ఈవిషయంపై విజయసాయిరెడ్డి మాదాసి వెంకయ్యను వివరణ కోరగా పోటీ చేసిన అభ్యర్థితన వద్దకు రాలేదని వెంకయ్య చెప్పారు. అశోక్‌రెడ్డిని అడగగా వరికూటి అశోక్‌బాబు తనపై దాడి చేయించారని అందుకే తాను వెళ్లలేదని ఆయన పేర్కొన్నారు. ఈసమాధానాలకు సంతృప్తి చెందని విజయసాయిరెడ్డి పార్టీలో పదవులు అనుభవిస్తూ పోటీ చేసే వ్యక్తి వచ్చి కలవాలని ఎదురు చూడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీనికి ప్రసన్న సమాధానం ఇస్తూ తాను వరికూటిని కూడా కలవలేదని ఆయనే వచ్చి తనకు సహకారం అందించారని, కేవలం వరికూటి అశోక్‌బాబు వచ్చారనే వీరిరువురూ రాలేదని వైద్యులపై ప్రసన్న ఆరోపించారు. కేవలం ముఠా తగాదాల వలన నియోజకవర్గం నాశనం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మారి పార్టీకోసం పనిచేసే వాళ్ళే ఉండాలని, లేకుంటే మీదారి మీరు చూసుకోవచ్చునని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. దాడి చేశారని చెబుతున్న దొద్దా మహీధర్‌రెడ్డి పై పార్టీ చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డికి సూచించారు. అయినా ఆదాడికి తనకు ఎటువంటి సంబంధం లేదని వరికూటి అశోక్‌బాబు వివరణ ఇచ్చారు. అయినా ఆదాడి వ్యవహారం వ్యక్తిగతమని దానికి పాకల ఎన్నికలకు సంబంధం లేదని విజయసాయిరెడ్డి పదేపదే చెప్పడంతో తమది తప్పు అయిపోయిందని వైద్యులు ఇరువురు తమ తప్పిదాన్ని ఒప్పుకోక తప్పలేదు. ఈవ్యవహారం మొత్తం జగన్ ముందు ఉంచుతానని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

లిక్కర్ స్కాంతో మాగుంట కుటుంబానికి సంబంధం లేదు

రాజకీయంగా ఆ కేసులో ఇరికించారు
ఆ కేసులో నుంచి త్వరలోనే బయటకు వస్తారు
రాఘవరెడ్డికి రాజకీయ భవిష్యత్తు చాలా ఉంది
మాజీ మంత్రి బాలినేని

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఢిల్లీ లిక్కర్ స్కాంతో మాగుంట కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని రాజకీయంగా వారిని ఎదుర్కొనలేక ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డిని ఇరికించారని మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల బెయిల్‌పై విడుదలైన మాగుంట రాఘవరెడ్డి గురువారం ఒంగోలులోని మాజీ మంత్రి బాలినేని నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా బాలినేని మీడియాతో మాట్లాడుతూ మాగుంట కుటుంబం గత 50 సంవత్సరాల నుంచి లిక్కర్ వ్యాపారంతో వివిధ వ్యాపారాలు చేస్తున్న విషయం అందరికి తెలుసునని అన్నారు. ఇటీవల రాజకీయంగా అనేకమందిని ఇబ్బందులకు గురిచేసే విధంగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో జరుగుతున్న పరిణామాలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే మాగుంట కుటుంబ సభ్యులు ఎంపీ కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ఈ కేసులో ఉద్దేశపూర్వకంగా ఇరికించారని తెలిపారు. అయినా మాగుంట కుటుంబం చేసిన వ్యాపారాల పట్ల ఎలాంటి ఆరోపణలు గత 50 సంవత్సరాల నుంచి ఎప్పుడూ లేదని అన్నారు. ఈ కేసు నుంచి కూడా మాగుంట రాఘవరెడ్డి అన్నింటిని ఛేదించుకొని బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాగుంట రాఘవరెడ్డికి చాలా రాజకీయ భవిష్యత్తు ఉందని, రాజకీయంగా ఉన్నత స్థాయికి రాఘవరెడ్డి వెళ్లాలని ఆకాంక్షించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంపై దేశవ్యాప్తంగా అనేక మంది రాజకీయ పార్టీ నేతలను ఆ స్కాంలో ముద్దాయిలుగా చేర్చిన విషయం విదితమే. గత కొంతకాలంగా మాగుంట కుటుంబం లిక్కర్ స్కాం కేసులో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇటీవల రాఘవరెడ్డికి ఆ కేసులో బెయిల్ మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఒంగోలు వచ్చిన రాఘవరెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు వివిధ పార్టీల నేతలు, మాగుంట అభిమానులు వారి కార్యాలయానికి వెళ్లి కలిసి రాఘవరెడ్డితో మాట్లాడారు. రాఘవరెడ్డికి పార్టీ శ్రేణులు కూడా ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలినేని నివాసానికి వెళ్లిన రాఘవరెడ్డి బాలినేనికి శాలువా కప్పి బాలినేనితో కొంతసేపు ఏకాంతంగా గడిపారు. అనంతరం మాజీ మంత్రి బాలినేని పై విధంగా స్పందించారు.

ప్రజలపై భారం మోపుతున్న కేంద్రం

విశాలాంధ్ర-దర్శి : కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు తగ్గిస్తామని ,ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రశ్నించాలని సిపిఐ(యం)దరిశి మండల కమిటీ సభ్యులు సందు వెంకటేశ్వరరావు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 30 తేదీ నుండి దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా లంకోజనపల్లి రోడ్డులో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం కార్యక్రమం జరిగింది. విదేశాల్లో ఉన్న నల్ల ధనం తీసుకొచ్చి ఒక్కో మహిళ ఖాతా లో 15 లక్షల రూపాయలు వేస్తామని, రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామని చేసిన వాగ్దానాలను అమలుచేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కెవి పిచ్చయ్య, ఈ. నాగేశ్వరరావు, జాన్ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

జవాబుదారి పాలనే జగనన్న లక్ష్యం

2024 ఎన్నికలలో జగనన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-పెద్దారవీడు : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు జవాబుదారి పాలన అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం చట్లమిట్ల సచివాలయం రాజంపల్లి గ్రామ పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లా డారు. ముందుగా గ్రామ ప్రజల దాహం తీర్చుటకు డ్రిప్ బోర్ ను ప్రారంభించారు. జగనన్న ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారని, విదేశాలకు వెళ్లి చదువులు అభ్యశించే విద్యార్థులకు రూ.1కోటి వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ధనవంతుల పిల్లలే విద్యను అభ్యశించాలని, కార్పొరేట్ స్కూళ్లకు వంతపాడుతూ పచ్చనేతలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం చదువు లను అడ్డుకోవటానికి ప్రయత్నించారని విమ ర్శించారు. గత 4 సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాల ద్వారా రూ. 7లక్షలకు పైబడి లబ్ధి పొందిన పేదలున్నారని, ఇంకా ప్రజలకు ఏమైనా అవసరాలు ఉంటాయన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా తెలుసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ సాయికుమార్, ఎమ్మార్వో కృష్ణారెడ్డి యుఆర్‌డి బాలకోటయ్య, పంచాయతీ రాజ్ ఏఈ రవీంద్రారెడ్డి, నాగరాజు సుబ్బయ్య వెంకట్‌రెడ్డి, గ్రామ ఎంపీటీసీ గోదాపు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కాశిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి రామచంద్రుడు యాదవ్, గుడి చైర్మన్ వెంకట్ రెడ్డి, మరియు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధి లోని వెంగపల్లి గ్రామంలో కూడలి దశరథ తమ్ముడు నాగేంద్రబాబు వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని పెండ్లి కుమారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, వెంగపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలం లోని జాల్లపాలెం పంచాయతీలో ప్రకాశం కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, అంకయ్య తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

468 మందికి ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణం లోని కుమ్మరమకట్ట సెంటర్ నందు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గిద్దలూరు, కొమరోలు, అర్ధవీడు, రాచర్ల, బేస్తవారిపేట, కంభం మండల గ్రామాలను ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు, ఉచితముగా ఆపరేషన్ చేస్తూ 2024లో జరగబోవు సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు సిద్ధముగా ఉన్నానని ఎల్లవేళలా మీ వెంటే ఉంటానని మీ సహాయ సహకారాలు నాకు అందించాలని కోరుచున్నాను అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఓపి 468 మంది, ఐ ఆపరేషన్ 72 మంది, ఈ ఎన్ టి సర్జరీస్ 08మంది, జనరల్ సర్జరీస్ 18 మందికి ఆర్థో ఆపరేషన్ 07 మందికి, గైనిక్ సర్జరీ 11 వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశామని డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న హనుమారెడ్డి తదితరులు

సెప్టెంబర్ 4 నుండి 6వ తేదీ వరకు జరుగు ధర్నాలను జయప్రదం చేయండి.
-ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి పిలుపు
-కార్యక్రమ కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సెప్టెంబర్ 4వ తేదీ నాగులపాడు మండలం 5వ తేదీ మద్దిపాడు మండలం 6వ తేదీ ఒంగోలు మండల కార్యాలయాల వద్ద గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమా రెడ్డి కోరారు. గురువారం స్థానిక మలయ లింగం భవనంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు రోజులపాటు జరుగుధర్నా కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణానికి కూ.647 కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్టు నిర్వహణ లోపం కారణంగా కొట్టుకుపోయిన మూడో నెంబర్ గేటు బిగించకపోవడం వలన సాగుకి త్రాగడానికి ఉపయోగపడాల్సిన నీరు సముద్రం పాలవుతుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల మరమత్తు నిర్వాసితులకు చెల్లింపు నిర్వాసితుల కాలనీలో మౌలిక వసతులు కల్పన 80వేల ఎకరాలకు సాగునీరు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ గేట్లు మరమ్మత్తులు పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ఒంగోలు నగరానికి త్రాగునీటి య ద్ధ డి ఏ ర్పడే పరిస్థితి ముందుందని, ఇటీవల గుండ్లకమ్మ నుండి ఒంగోలు నగరానికి త్రాగునీటి ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను సరఫరా చేసే పైపులైను ను ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. కానీ గుండ్లకమ్మ లో నీరు నిల్వ ఉండాలంటే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు కొట్టుకుపోయిన మూడవ గేటును వెంటనే బిగించి నీటినిలుపకు చర్యలు చేపట్టాలని కోరారు. కాబట్టి పై సమస్యల పరిష్కారానికి చేపట్టిన రెవెన్యూ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు సర్దార్ , రైతు సంఘం జిల్లా నాయకులు కే నాగార్జున, చెరుకూరి వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన పోలీసు కుటుంబాలకు ఆసరాగా ఉంటాం

జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్
మరణించిన మర్రిపూడి కానిస్టేబుల్ కుటుంబానికి రూ.25వేల చెక్కును అందిస్తున్న ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : మరణించిన పోలీసు కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ భరోసా ఇచ్చారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం, వివిధ కారణాలచే మరణించిన పోలీసు అధికారులు,సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ గురు వారం జిల్లా పోలీసు కార్యాలయంలో సమా వేశం నిర్వహించి నారు. ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు, సమస్యలు, వారికి రావాల్సిన ఎపిజి ఎల్ఐ, కారుణ్య నియామకం, ప్రమాద భీమా, మొదలైన బెనిఫిట్స్ గురించి స్వయంగా అడిగి తెలుసుకొని, వాటిపై సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి ఆయా కుటుంబాలకు అందాల్సిన ప్రయోజనాలపై సత్వర పరిష్కార చర్యలు చేపట్టారు. అలాగే మరణించిన పోలీస్ సిబ్బంది యొక్క పిల్లలు చేస్తున్న ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, మనం దరం ఒక పోలీసు కుటుంబమని, మీకు ఎల్ల వేళలా ప్రకాశం పోలీసులు ఆసరాగా ఉంటారని ఎస్పీ భరోసా వారికి కల్పించారు. ప్రభుత్వం తరుపున, పోలీసుశాఖ నుంచి వారికి రావాల్సిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసు కుంటున్నామని, కారుణ్య నియామకాలు పొం దని కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలు సుకొని, వారికి త్వరితగతిన కారుణ్య నియా మకం పొందే విధంగా చూస్తామని, వారికి ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తనను నేరుగా కలవచ్చునని, తప్పకుండా వాటి పరి ష్కారానికి కృషి చేస్తామని ఎస్పీ గారు తెలియ చేసినారు. మర్రిపూడి పియస్ లో విధులు నిర్వ హిస్తూ మరణించిన కె.శివ కృష్ణ గౌడ్ యొక్క సతీమణి పద్మకి ఇన్సిడెంటల్ ఇన్‌ఛార్జ్ క్రింద రూ.25,000 చెక్కును జిల్లా ఎస్పీ అందచేశారు.

రాజకీయ 'రాఖీ'

-రాఖీని వదలని రాజకీయ పార్టీల నాయకులు
-రక్షాబంధన్ ను వినియోగించుకున్న నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు: రక్షాబంధన్ పండుగతో మహిళలకు రాజకీయంగా రాజకీయ పార్టీల నాయకులు చేరువయ్యేందుకు ప్రయత్నించారు. రాఖీ కట్టేందుకు వచ్చిన ప్రతి మహిళను సాదరంగా ఆహ్వానించి మరీ రాఖీలు కట్టించుకున్న ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి రాఖీ పండుగ వేడుకలను ఒంగోలులోని తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తో పాటుగా పలువురు వైసీపీ కి చెందిన మహిళా కార్యకర్తలు మాగుంటకు రాఖీ కట్టేందుకు పోటీ పడ్డారు. ఈసందర్భంగా మాగుంట కూడా వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా మర్యాదలు చేయటంతో పాటుగా రాఖీ కట్టిన వారిని తగిన విధంగా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మహిళలను దామచర్లకు రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటు కున్నారు. ఏది ఏమైనా జిల్లాలో రాఖీ పండుగ మహిళా ఓటర్లను చేరువయ్యేందుకు ఎంతగానో ఉపకరించిందని రాజకీయ పార్టీల నాయకులు అనుకుంటున్నారు.

యువగళం సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-కనిగిరి : యువగళం సారథి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర 200 రోజులకు చేరిన నేపథ్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్ నుండి చాకిరాల టీడ్కో గృహాల వరకు సంఘీభావ పాదయాత్ర జరిగింది. జనవరి 7న కుప్పంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర 8 జిల్లాల్లో 77 నియోజక వర్గాల్లో 2710 కిలోమీటర్లు సాగిందని వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంద న్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో నిర్మించిన టిడికో గృహాలు ఇంతవరకు పంపిణీకి నోచుకోకపోవడం వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు గంగొండ నాగేశ్వరావు తో పాటు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు వస్తువులు అందచేసిన వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలోని పలు పాఠశాలకు వైస్ యంపిపి సోము దుర్గారెడ్డి పాటశాలలకు అవసరమైన వస్తువులను అందచేశారు. దుర్గారెడ్డి రమాదేవిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా భవిత పాఠశాలకు కుర్చీలు, ఫ్యాన్‌లు అందచేశారు. చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి చిన్నారులకు పంచి పెట్టారు. అదే విధంగా నగర పంచాయతీ పరిధిలోని పాముల కాలనీ, గొర్లగడ్డలోని అంగన్వాడీ కేంద్రలకు కూడా కుర్చీలు, ఫ్యాన్‌లు అందచేశారు.

తేజ వృద్ధాశ్రమంలో అన్నదానం

జన సైనికుల వితరణ

విశాలాంధ్ర-తాళ్లూరు : జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా తాళ్లూరు మండల జనసైనికులు గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు .మండల జనసేన నాయకులు తోట అయ్యప్ప ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ జనసేన నాయకుడు వరి కూటి నాగరాజు తదితరుల సమక్షంలో తూర్పు గంగవరం గ్రామ గుంటి గంగక్షేత్రంలోని తేజ వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల అవసరాల నిమిత్తం ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు షేక్ అర్షద్, జనసేన వీర మహిళ సుజాత, జనసేన నాయకులుకే వెంకటేశ్వర్లు, జన సైనికులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంటకు అభినందనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డిని, ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, మండల వైకాపా సీనియర్ నాయకులు పులిపాడు లక్కిరెడ్డి సుబ్బారెడ్డిలు ఒంగోలు తన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.

దస్తావేజు లేఖర్ల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మార్కాపురం : దస్తావేజు లేఖరుల సంఘం నూతన కమిటీ ఎన్నికను గురువారం సాయంత్రం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ హుస్సేన్ పీరా, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి సుబ్బారావు, గౌరవ అధ్యక్షులుగా పిన్నక వెంకటసుబ్బయ్య, గోరంట్ల చిన్న రామిరెడ్డి, కార్యదర్శులుగా భూదాల మోహన్, శివ యాదవ్, షేక్ మునవర్, సహాయ కార్యదర్శులుగా షేక్ అలీషా జహీర్, మణిశర్మ, అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సెప్టెంబర్ 2న నూతన పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సెప్టెంబర్ 2వ తేదీ వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నూతనంగా మంజూరైన వివిధ రకాల పింఛన్లను పంపిణీకి సిద్ధం చేయాలని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. బొద్ధి కూరపాడు-23, దోసకాయలపాడు-7, తూర్పు గంగవరం- 31, లక్కవరం -21, మాధవరం -9, మల్కాపురం-6, మన్నేపల్లి -6, నాగం బొట్ల వారి పాలెం -18, శివరామపురం- 14, తాళ్లూరు (1) -22, తాళ్లూరు -(2)- 11 ,తురకపాలెం -14, వెలుగు వారి పాలెం-12, విఠలాపురం-11 పెన్షన్లు మంజూరయ్యాయని, తెలిపారు.

వైకాపాకు చరమ గీతం పాడాలి - మాజీ ఎమెల్యే

పాదయాత్రలో భారీగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు పాటిస్తూ ప్రజలు ను తీవ్ర ఇబ్బందులు కు గురి చేస్తుందని ఎలక్షన్ ఎప్పుడు వచ్చితే అప్పుడు ఈ ప్రభుత్వంను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. . అద్దంకి రోడ్డు లోని కనక దుర్గా అమ్మవారి గుడి వద్ద నుండి కురిచేడు రోడ్డు లోని పార్టీ కార్యాలయం వరకు పాద యాత్ర నిర్వహించారు. గడియార స్థంభం సెంటర్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ గుండ్లకమ్మా డ్యామ్ గేట్ దెబ్బతిని సంవత్సరము అయ్యింది. నేటికి మారమ్మత్తు లు చేయక పోవటంతో నీరు వృధాగా సముద్రం లో కలిసి పోయింది అన్నారు. గేట్ మరమ్మతు లు చేయలేని సి. యం ఎకం గా మూడు రాజధానులు కడతానటం విడ్డురం గా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ లు స్టీఫెన్, తలారి కోటయ్య, ఐదు మండల ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

16 నెలల బాలుడు అపహరణ

ముమ్మరంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు
సంఘటనా స్థలానికి సందర్శించిన ఏఎస్పి శ్రీధర్‌రావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : 16 నెలల బాలుడు బుధవారం రాత్రి అపహరణకు గురైన సంఘటన జరిగింది. సీఎస్‌పురం మండలంలోని చింతలపాలెం గ్రామం లోని ఎస్సీ కాలనీలో సామేల్, కెజియా దంపతుల 16 నెలల బాలుడు మైలారి సాత్విక్‌షాలోం ఇంట్లో మంచంపై నిద్రిస్తుండగా బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో అపహరణకు గురయ్యాడు. బాలుడు నాన్నమ్మ, తల్లి కెజియా ఇంట్లో వరండాలో మంచంపై నిద్రిస్తుండగా బుధవారం అర్ధరాత్రి పిల్లవాడు కన్పించకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పి రామరాజు విలేకరులతో మాట్లాడుతూ చింతలపాలెం గ్రామంలో అపహరణకు గురైన 16 నెలల బాలుడు కేసుకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని సీఎస్‌పురం ఎస్ఐ, హెచ్ఎం పాడు, వెలిగండ్ల, పామూరు నాలుగు టీంలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సీఐ కె శ్రీనివాసరావు, సీఎస్‌పురం ఎస్ఐ పి అనిల్‌కుమార్, పామూరు ఎస్ఐ కె సురేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగనిస్తే పాదయాత్ర-లేకుంటే దండయాత్ర

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన కు మద్దతుగా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి క్లబ్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తెలుగుదేశం శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ,రేపటి నుండి ప్రారంభం కానున్న బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని ఆరు మండలాల చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, పార్లమెంట్ నాయకులు, బీసి ఎస్సి, కాపు నాయకులు, మహిళా నేతలు, క్లస్టర్, యూనిట్, తెలుగుదేశం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.

దరువు అభివృద్ధి పనుల పరిశీలన



విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని దరువు ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం దరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. దొరువు వద్ద పూడికతీత పనులు, రోడ్లు, ఫెన్సింగ్, లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించి కాంట్రాక్టర్ మరియు మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రూ.50 లక్షల వ్యయంతో పనులను శరవేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. దొరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలను అలంకరించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అరుణోదర్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుదీన్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర హనుమంతునిపాడు : మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ నందు జరుగు తున్న కొదమల వారి వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి,హెచ్ఎం పాడు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, హనుమంతాపురం ఎంపీటీసీ తానిగుండాల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ కత్తి కిషోర్, తురకపల్లి సర్పంచ్ రవీంద్రారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కత్తి తిరిపాలు, పోలిచర్ల ఇర్మియ,మాస్ యాదవ్ చైతన్య,నాని తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గోళ్ళ

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోళ్ల మాల్యాద్రి నాయుడు ఎన్నికయ్యారు. గురువారం న్యూఢిల్లీలోని రఫీ మార్కులో గల కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో అఖిలభారత పంచాయతీ పరిషత్ ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ పరిషత్ సంయుక్త కార్యదర్శిగా మాల్యాద్రి నాయుడును నియమిస్తూ అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) సెక్రెటరీ జనరల్ మరియు కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ ఎక్సుర్ట్ కమిటీ మెంబర్ ఎస్ ఎస్ విజయ్ మిశ్రా ఉత్తర్వులను అందజేశారు.ఢిల్లీలో ఈరోజు మధ్యాహ్నం అందజేశారు. రాష్ట్ర పంచాయతీ పరిషత్ సంయుక్త కార్యదర్శిగా గోళ్ల మాల్యాద్రి నాయుడు నియామకం పట్ల మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య హర్షం వ్యక్తం చేశారు. మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి కంబాలదిన్నె గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

వృద్ధులకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-గిద్దలూరు : శ్రీ వివేకానంద విద్యాసంస్థల అధినేత శ్రీ పిడతల అభిషేక్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ వివేకానంద కళాశాల అండ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎం మురళీకృష్ణ మరియు సిబ్బంది అందరూ కలిసి గురువారం సంజీవిని అనాథ వృద్ధాశ్రమంలో అభిషేక్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు అన్నదానం మరియు పండ్లు స్వీట్స్ ఇవ్వడం జరిగింది. మా ఆశ్రమాన్ని గుర్తించి మాకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను నీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము తెలియజేశారు ఈ కార్యక్రమానికి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం అమరావతి గ్రౌండ్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సన్నాహక కార్యక్రమం జరిగింది. నాలుగున్నర ఏళ్ళుగా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలు, ధరల పెరుగుదల, సంక్షేమ పథకాల పాములు మాటున ఆర్థిక అరాచకం వంటి విషయాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, ఇవి మనోహర్రావు, నంబుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.